## డయేరియా నియంత్రణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

• డీఎంహెచ్ఓ కోటాచలం

రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

చింతలపాలెం, అక్టోబర్ 28 : గ్రామంలో డయేరియా అదుపులోకి వచ్చే వరకూ పకడ్బందీగా చర్యలు చేపట్టాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలో తాత్కాలిక భవనంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయానుకూలంగా ఎవరికి కేటాయించిన విధులను వారు కచ్చితంగా పాటించాలన్నారు. ఆయన వెంట జిల్లా సర్వేలెన్స్ అధికారి నాజియా, జిల్లా ఎపిడమాలజిస్ట్ సతీశ్, మెడికల్ ఆఫీసర్ సచిన్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 1981-84 బ్యాచ్ బీకాం పూర్వ విద్యార్థులు

కోదాడ, అక్టోబరు 28 : కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 1981-84 బ్యాచ్ బీకామ్ చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హైదరాబాద్‌లో సోమవారం ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు. నాలుగు దశాబ్దాల అనంతరం నిర్వహించుకున్న ఈ సమ్మేళనంలో అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అప్పుడు ఆంగ్లం బోధించిన మేరీ కుట్టి మేడమ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో పూర్వ విద్యార్థులు సూర్య ప్రకాశ్, బీఎస్ఆర్ వేణుగోపాల శర్మ, చింతలపాటి సైదిరెడ్డి, రాజేంద్రప్రసాద్, పద్మ, జయశ్రీ, అశోక్, మధు, రమేశ్, పరాంకుశం, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు అబ్జర్వర్‌గా మన్నెం సీతారాంరెడ్డి

మఠంపల్లి, అక్టోబర్ 28 : పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించే రాష్ట్రస్థాయి అండర్ 17 బాల, బాలికల టోర్నమెంట్‌కు అబ్జర్వర్‌గా మట్టంపల్లికి చెందిన పీఈటీ మన్నెం సీతారాంరెడ్డి ఎంపికయ్యారు. విద్యార్థులకు వాలీబాల్‌లో శిక్షణ ఇచ్చి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేసిన సీతారాంరెడ్డిని వాలీబాల్‌లో ప్రత్యేకమైన షాట్ పాస్ స్పెషలిస్ట్‌గా, అబ్జర్వర్‌గా ఎంపిక చేశారు. ఆయన ఎంపిక పట్ల పీఈటీలు వీరస్వామి, సతీశ్, ముక్కంటి, బ్రదర్ వినోద్ కుమార్‌రెడ్డి, మండల ప్రజలు అభినందించారు.

## గిరిజన విద్యార్థుల కోసం ఆటో ఏర్పాటు

ఎన్నారై ఏర్పాటు చేసిన ఆటో వద్ద విద్యార్థులు

మద్దిరాల, అక్టోబర్ 28 : మండలంలోని చిన నెమిల ఆవాస గ్రామాలైన గుట్టకాడి తండా, సాముల తండా, సెట్రామ్ తండా విద్యార్థులు చిననెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రావడానికి గ్రామానికి చెందిన ఎన్నారై దామెర సంతోష్‌కుమార్ ఉచిత ఆటో ఏర్పాటు చేశారు. తన ఊరి బడి పిల్లల చదువుకు నడక దూరం కాకూడదని రూ. 30 వేలతో ఆటోను ఉదారంగా ఇచ్చినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. గతంలో పాఠశాలలో అదనపు తరగతి గది, బోరింగ్ పంపు, డెస్క్ బెంచీలు, ఫ్యాన్లు, మైక్ సెట్ అందించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు దాతను అభినందించారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు మఠంపల్లి విద్యార్థులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మఠంపల్లి, అక్టోబర్ 28 : ఉమ్మడి నల్లగొండ స్థాయిలో అండర్ 14 వాలీబాల్ విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు మఠంపల్లి మండల విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ మన్నెం సీతారాంరెడ్డి తెలిపారు. వర్దాపురం ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.హర్షిత, ఎన్.మల్లీశ్వరి, బిల్యానాయక్‌తండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.జయ, మాంట్‌ఫోర్ట్ స్కూల్‌కు చెందిన యశ్వంతి, హర్షిత ఎంపికైనట్లు పేర్కొన్నారు.


**IN THE COURT OF HON'BLE III METROPOLITAN MAGISTRATE : AT INTEGRATED FAMILY COURT : HYDERABAD**
**D.V.C. NO. 96 OF 2024**

Between:
Smt. P. Susheela W/o Late P. Sai Kumar .... Petititoner
And
T. Narsimha S/o. Anjaneyulu ... Respondent

To
**TUMUKUNTA NARSIMHA,** S/o Anjaneyulu, H.No. 4-19, Maryala Post & Village, Bommalaramaram Mandal, Yadadri Bhongir District-508116 (TG)

Take Notice that my client Smt. P. Susheela W/o Late P. Sai Kumar Had Filed the above case against you and the hournable court ordered publication of notice for your appearance and the matter is posted on 13-11-2024. Hence your requested to appear in person or through advocate other wise the matter will be dicided in your absence.

BY ORDER OF THE COURT
Sd/- **P. Lalitha Kamesh,**
Advocate - High Court
Hyderabad - Cell: 8500151442
Date: 28.10.2024, Place: Hyderabad


## హత్యాయత్నంపై పోలీసుల విచారణ

విచారణ చేస్తున్న సీఐ చరమందరాజు

పాలకవీడు, అక్టోబర్28 : నేరేడుచర్ల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెచ్చా సందీప్‌పై ఆదివారం కత్తులతో హత్యాయత్నం జరిగిన ఘటనపై హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. జాన్‌పహాడ్ దర్గా గ్రామంలో సోమవారం హత్యాయత్నం జరిగిన సంఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఘటనపై స్థానికులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ చరమందరాజు మాట్లాడుతూ జరిగిన ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నామని, నిందితులను త్వరలోనే పట్టుకొని కోర్టుకు రిమాండ్ చేస్తామని తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ లక్ష్మీనారాయణ ఉన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

**WANTED**
★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333978.
NLG-NT-98842

**SSC, Inter Memo పోయినవి**
తండ జహంగీర్, S/o. తండ సిద్దయ్య R/o. (Village Post) మోటకొండూరు, మండలం: మోటకొండూరు, జిల్లా యాదాద్రి భువనగిరి, నా యొక్క SSC & Inter, MLT రెండు పాస్ మెమోలు పోయినవి SSC ZPHS మోటకొండూరు. Roll No.0431046, Inter Govt Junior College కాచిగూడ, రూల్ నెం.652751, మోటకొండూరు నుండి భువనగిరి వెళుతుండగా పోయింది దొరికినవారు.
సంప్రః 9848069992

**NAME CHANGE**
I, GANJI RAMESHAM (Old Name) R/o.2-37, Yelikatta Village, Chityala Mandal Nalgonda District, Telangana State. 508114, I have changed my Name as Ganji Ramesh (New Name)

మీకు కావలసిన సమాచారం కొరకు సులభతరమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | యాదగిరిగుట్ట : 9182777630


# ప్రభుత్వ పథకాల లక్ష్యాలను పూర్తి చేయాలి

● కలెక్టర్ నారాయణరెడ్డి

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ, అక్టోబర్ 28: ప్రభుత్వం వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల కింద నిర్దేశించిన లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలని కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం వాటిని ఆయా శాఖల అధికారులకు బదలాయించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ ఫైళ్లను ఎప్పడికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాప్యం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తిరుమలగిరి సాగర్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే నిర్దేశించిన లక్ష్యం ప్రకారం సర్వే, రికార్డులను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ పాల్గొన్నారు.

**కలెక్టర్‌ను కలిసిన ట్రైనీ అధికారులు**

నీలగిరి : మర్రిచెన్నారెడ్డి మావన వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అఖిల భారత, కేంద్ర సర్వీసులకు సంబంధించి ట్రైనీ అధికారులు జిల్లాలో 21 నుంచి 28 వరకు ఎంపిక చేసిన గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమంపై అధ్యయనం చేసి సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌తో పాటు ఇతర జిల్లా అధికారులతో తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ ఐఏఎస్, ఇతర కేంద్ర సర్వీసుల ఉద్యోగాల్లో శిక్షణ పొందే అధికారులకు గ్రామస్థాయిలో అధ్యయనం చేయడం వారికి భవిష్యత్‌లో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, జిల్లా పరిశ్రమల శాఖ జేడీ కోటేశ్వర్‌రావు, జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, ఇన్‌చార్జి ఆర్డీఓ శ్రీదేవి, కలెక్టరేట్ ఏఓ మోతీలాల్ పాల్గొన్నారు.

## రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

● డీఎస్ఓ వెంకటేశ్వర్లు

ధాన్యం లోడింగ్‌ను పరిశీలిస్తున్న డీఎస్ఓ

నల్లగొండ సిటీ, అక్టోబరు 28: రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోకుండా ఉండేందుకే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కనగల్ మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకు రావాలని సూచించారు. ఆయన వెంట సివిల్ సప్లై డీఎం హరీశ్, ఏపీఎం సంకు హరి ఉన్నారు.

## వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

సత్యసాయి మందిరంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

నకిరేకల్, అక్టోబర్ 28 : నకిరేకల్ పట్టణంలో సత్యసాయి మందిరంలో సోమవారం సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు దేవరశెట్టి శ్రీనివాసులు, మందిరం అధ్యక్షుడు గర్రె శ్రీనివాస్, సమితి రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట్రావ్, మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్, ప్రతినిధులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలు త్వరగా ప్రారంభించాలి : సీపీఎం

ఉరుమడ్లలో రైతు ఇంట్లో పత్తిని పరిశీలిస్తున్న రంగారెడ్డి

చిట్యాల, అక్టోబర్ 28 : ప్రభుత్వం వెంటనే సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, పత్తి క్వింటాకు రూ.10వేల మద్దతు ధర చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో రైతులు నిల్వ చేసిన పత్తిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహిస్తున్నందున రైతులు దళారుల చేతిలో మోస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర నాయకురాలు మల్లు లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేశ్, నాయకులు పానుగుళ్ల అచ్చాలు, అయితరాజు నర్సింహ, అరూరి శ్రీను ఉన్నారు.

## ఎంజీయూ బాస్కెట్‌బాల్ జట్టు ఎంపిక

బాస్కెట్‌బాల్ జట్టుతో ఎంజీయూ అధ్యాపకులు

రామగిరి, అక్టోబర్ 28: నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో సోమవారం బాస్కెట్ బాల్ యూనివర్సిటీ జట్టు కోసం ఎంపిక పోటీలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని కళాశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన 14 మందిని యూనివర్సిటీ జట్టుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వర్సిటీ స్పోర్ట్స్‌బోర్డు డైరెక్టర్ హరీశ్‌కుమార్ మాట్లాడుతూ ఎంపికైన బాస్కెట్‌బాల్ జట్టు నవంబర్ 1 నుంచి 5 వరకు బెంగుళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీలో జరిగే సౌత్‌జోన్ బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.మురళి, వై. శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## నవంబర్ 4న జిల్లాకు బీసీ కమిషన్ సభ్యులు రాక

నల్లగొండ, అక్టోబర్ 28: బీసీ కమిషన్ బృందం నవంబర్ 4వ తేదీన జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ నారాయణరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సంచార జాతుల ఆర్థిక, సామాజిక, ఆర్థిక విశ్లేషణలో భాగంగా బృందం జిల్లాకు రానున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బృందం ఆయా వర్గాల నుంచి పలు అంశాలపై ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నందున ఆసక్తి కలిగిన వారు తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా ఇవ్వాలని సూచించారు.

## నల్లగొండ పట్టణ అభివృద్ధికి కృషి

● మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నీలగిరి, అక్టోబర్ 28 : నల్లగొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రతిరోజు తాగునీరు అందించేందుకు 11 వాటర్ ట్యాంకులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పట్టణ శివారు ప్రాంతాలు, వీలిన గ్రామాల్లో సైతం రూ.211 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. పట్టణంలో రూ.55 కోట్లతో సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని, మరో రూ.234 కోట్లకు కూడా ఆమోదం వచ్చినందున శివారు ప్రాంతాలు, విలీన గ్రామాల్లో సైతం అభివృద్ధి పనులు వేగవంతమవుతాయన్నారు. ఆస్తి, నీటిపన్నుల వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కౌన్సిలర్లు ఆలకుంట్ల రాజేశ్వరీమోహన్‌బాబు, ఫర్జానా ఫర్హత్ ఇబ్రహీం, ఎడ్ల శ్రీను, గోగుల శ్రీను, మహ్మద్ సమి, యామ కవితాదయాకర్ పాల్గొన్నారు.

## సాగర్ వెనుక జలాల్లో మునిగి వ్యక్తి మృతి

చందంపేట(నేరేడుగొమ్ము), అక్టోబర్ 28 : నేరేడుగొమ్ము మండలంలోని వైజాక్ కాలనీలో సాగర్ వెనుక జలాల్లో మునిగి సోమవారం వ్యక్తి చెందాడు. హైదరాబాద్‌కు చెందిన కొమ్మరి పాండు(25) విహార యాత్ర కోసం మిత్రులతో కలిసి వైజాక్ కాలనీలోని సాగర్ వెనుక జలాలకు వచ్చాడు. స్నానం చేసేందుకు నీటిలోకి దిగాడు. తోతు ప్రాంతంలోకి వెళ్లడంతో నీట మునిగి మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు.

## కేబినెట్ నిర్ణయాలపై ఉపాధ్యాయులు, ఉద్యోగల్లో అసంతృప్తి

రామగిరి, అక్టోబర్ 28: ఐదు వాయిదాల కరువు భత్యం పెండింగ్‌లో ఉండగా ప్రభుత్వం ఒక్క డీఏను మాత్రమే విడుదల చేయడంపై ఉపాధ్యాయులు, ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. జీఓ 317 బాధితులందరికీ న్యాయం చేయాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ప్రభుత్వం హామీఇచ్చిందని, కానీ నేటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉప సంఘం నియమించి వాటిని పరిష్కరించాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో కమిటీ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, పెరుమళ్ల వెంకటేశం, రత్నయ్య, ఖుర్షీద్‌మియా, పి. వెంకులు, రామకృష్ణ, లచ్చిరామ్ ఉన్నారు.

## నేడు డీఎస్సీ స్పెషల్ ఎడ్యుకేషన్ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

రామగిరి, అక్టోబర్ 28: డీఎస్సీ-2024 ఎస్‌జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ అభ్యర్థుల్లో 1:3 నిష్పత్తిలో ఎంపికైన 92 మంది జాబితాను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిందని డీఈఓ భిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి ఈ నెల 29న డీఈఓ కార్యాలయంలో సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్, రెండు సెట్ జిరాక్స్, లేటెస్ట్ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, చెక్‌లిస్టుతో హాజరుకావాలని సూచించారు.

## ఇంటింటికీ ఆర్టీసీ కార్గో సేవలు : ఆర్ఎం

నల్లగొండ సిటీ, అక్టోబర్ 28 : ఆర్టీసీ కార్గో ద్వారా ఇంటింటికీ పార్సిల్స్ అందించే సదుపాయాన్ని కల్పించినట్లు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పర్సిల్స్ హోం డెలివరీ చార్జీలను కేజీలోపు ఉన్న పార్సిల్‌కు రూ. 50, కేజీ నుంచి 5 కేజీల వరకు రూ.60, 5 కేజీల నుంచి 10 కేజీలకు రూ.65, పది నుంచి 20 కేజీల వరకు రూ70, ఇరువై నుంచి 30 కేజీలకు రూ 75, 30కేజీలు దాటి ఉన్న పార్సిళ్లకు రూ.5 చొప్పున పెంచుతూ చార్జీలు నిర్ణయించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కార్గో సేవలను మరింత విస్తృతం చేయనున్నట్లు పేర్కొన్నారు.

## త్వరలో పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం : ఏఓ

చిట్యాల, అక్టోబర్ 28 : మండలంలోని అన్ని జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు కేంద్రాలను వారం రోజుల్లో ప్రారంభమవుతాయని మండల వ్యవసాయ అధికారి గిరి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తాము పండించి పత్తిని బాగా ఆరబెట్టి 8 నుంచి 12శాతం తేమ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మద్దతు ధర లభిస్తుందని పేర్కొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

● రూ. 60వేలు, బంగారు ఆభరణాలు అపహరణ

నార్కట్‌పల్లి, అక్టోబర్ 28 : మండలంలోని మాధవ ఎడవల్లి గ్రామంలో సోమవారం తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి నగదు, నగలు ఎత్తుకెళ్లారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మాధవ ఎడవల్లి గ్రామానికి చెందిన కొప్పు నర్సింహ ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి వ్యవసాయ బావి వద్ద వరి కోతలకు వెళ్లాడు. వరి కోత యంత్రంలో డీజిల్ కొనుగోలుకు డబ్బులు అవసరమవగా బీరువాలోంచి తీసుకురమ్మని తన చిన్న కుమారుడిని ఇంటికి పంపించాడు. అతను ఇంటికి వచ్చి చూసే సరికి ఇంటి తాళం పగులగొట్టి ఉండడంతో విషయాన్ని తండ్రికి చెప్పాడు. ఆయన ఇంటికి వచ్చి చూడగా దొంగలు బీరువా తాళం పగులగొట్టి అందులో ఉన్న 7 తులాల బంగారు ఆభరణాలు, రూ.60 వేల నగదు ఎత్తుకెళ్లినట్లు గుర్తించాడు. పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్ఐ క్రాంతికుమార్ క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. నర్సింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో సంధ్యకు ప్రథమ బహుమతి

ప్రథమ బహుమతి అందుకుంటున్న కొయ్యడ సంధ్య

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 28 : ప్రపంచ ఆక్యుపేషనల్ డే సందర్భంగా ఆది యోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడో రాష్ట్రస్థాయి పోటీలను హైదరాబాద్ తార్నాకలో సోమవారం నిర్వహించారు. ఈ పోటీల్లో బోధి ధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ పోచంపల్లి యోగా శిక్షకురాలు, జలాల్‌పూర్ గ్రామానికి చెందిన కొయ్యడ సంధ్యకు ప్రథమ బహుమతి వరించింది. ఫౌండేషన్ చైర్మన్ సిద్ధి రాములు ఆమెకు మెడల్‌తో పాటు ప్రశంసా పత్రం అందించారు. కార్యక్రమంలో రవికిశోర్ పాల్గొన్నారు.

**రోస్‌బర్డ్ విద్యార్థుల ప్రతిభ**

చౌటుప్పల్ : పట్టణంలోని రోస్ బర్డ్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని గోల్డ్, సిల్వర్ మెడల్ సాధించారు.

## గోవులను సంరక్షించాలి : విజయ భారతి

గోశాలను పరిశీలిస్తున్న విజయ భారతి

బొమ్మలరామారం,అక్టోబర్ 28 : భారతీయుల జీవన విధానాన్ని ప్రభావితం చేసిన గోవులను ప్రతి ఒక్కరూ సంరక్షించాలని జాతీయ మానవ హక్కుల కమీషన్ సభ్యురాలు విజయ భారతి అన్నారు. మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామంలోని సాయిధామాన్ని సోమవారం ఆమె సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో సాయిధామం ఆశ్రమ పీఠాధిపతి రామానంద ప్రభూజి, బెజ్జెంకి పాపిరెడ్డి, శ్రీనివాస్, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## బహుజన సాహిత్యాన్ని ఆదరించాలి : రాధాకృష్ణ

అంబేద్కర్ నేషనల్ అవార్డును అందుకుంటున్న జంగయ్య

బోమ్మలరామారం, అక్టోబర్ 28 : బహుజన సాహిత్యాన్ని ప్రజలు ఆదరించాలని అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ నల్లా రాధాకృష్ణ అన్నారు. జర్నలలిస్టుగా ప్రజా ఉద్యమ కార్యాక్రమాలు నిర్వహిస్తున్న మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన మైలారం జంగయ్యకు ఆయన సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును సోమవానం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అందించారు. కార్యక్రమంలో మామిడి నిలిపాల, సంతోశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, విష్ణు పాల్గొన్నారు.

## పాడిరైతు కుటుంబానికి చెక్కు అందజేత

చెక్కు అందిస్తున్న కర్నాటి చెన్నారెడ్డి

రామన్నపేట, అక్టోబర్ 28 : మండలంలోని నీర్నెంల గ్రామానికి చెందిన సాగర్ల ఐలమ్మ ఇటీవల మృతి చెందింది. నల్లగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘంలో ఆమె సభ్యత్వం కలిగి ఉండటంతో రూ.10వేలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కును సోమవారం పాల శీతలీకరణ కేంద్రం చిట్యాల మేనేజర్ కర్నాటి చెన్నారెడ్డి మృతురాలి భర్త మల్లయ్యకు అందించారు. కార్యక్రమంలో దొంతరబోయిన శివలీల, నోముల శంకర్ ఉన్నారు.

## యువత మత్తుకు దూరంగా ఉండాలి : సంజీవ

విద్యార్థులతో ప్రమాణం చేయిస్తున్న ప్రిన్స్‌పాల్ సంజీవ

రామన్నపేట, అక్టోబర్ 28 : మత్